**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 30 జనవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


## ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్...

### అధికారులు, ఉద్యోగులను అభినందించిన సీఎం



రాష్ట్రంలో విజయవంతంగా పూర్తయిన సమగ్ర కుల గణన పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు.జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు.బుధవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కుల గణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటేడ్ కమిషన్ కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయని అన్నారు.సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందని, ఒకటి రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీ కి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నవంబర్ 6వ తేదీన రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం అధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్? వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు.రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. దాదాపు 96 శాతానికి పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి. వీటికి సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశాయి. కొన్ని చోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు.

## సిద్దిపేట జిల్లాలో జాతరలకు వేళాయె

### వేలాదిగా తరలి రానున్న భక్తులు




సిద్దిపేట జిల్లాలోని పలు పుణ్యక్షేత్రాలు జాతరలకు సిద్ధమయ్యాయి.ఈ నెల 29న మాఘ అమావాస్యను పురస్కరించుకొని రెండు చోట్ల జాతర జరుగుతుండగా మరో రెండు క్షేత్రాల్లో నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. సిద్దిపేట మండలం పుల్లూరు బండపై వెలిసిన లక్ష్మీ నరసింహస్వామికి కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరుంది. ఏటా మాఘ అమావాస్య నుంచి ఐదు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు.ఈసారి జనవరి 29 నుంచి 31 వరకు జరిగే జాతరకు వేల సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. మొదటి రోజు భక్తులు పుణ్య స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు. రెండోరోజు గోపాల కాల్వలు, మూడో రోజు స్వామి వారి కల్యాణ క్రతువు, తర్వాత చక్రతీర్థం నిర్వహించి జాతరను ముగిస్తారు. ఇక్కడ ఎప్పటికి ఎండిపోని నీటి గుండం ఉంది. ఈ గుండంలోని నీటిని తీసుకెళ్లి పంటపొలాల్లో చల్లితే దిగుబడి బాగా వస్తుందని భక్తులు నమ్ముతారు. సింగరాయ గుట్ట జాతర,కూడవెల్లి జాతర,గుబ్బటి గుట్ట జాతర ఈ జాతర్లకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## ప్రయాగ్‌రాజ్ వచ్చే భక్తులకు యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా 2025లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఇప్పటివరకు 15 మంది భక్తులు మరణించినట్లు తెలుస్తోంది. దీన్ని ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ధృవీకరించలేదు.పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. అత్యవసర చికిత్స అందిస్తోన్నారు. ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు.త్రివేణి సంగమం నోస్ పాయింట్ వద్ద అర్ధరాత్రి దాటిన తరువాత ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇక్కడి ఘాట్ల వద్దకు వెళ్లే మార్గం మొత్తం భీతావహంగా కనిపించింది. బ్యారికేడ్లన్నీ ఎక్కడికక్కడ పడిపోయి కనిపించాయి. తొక్కిసలాట చోటు చేసుకున్న వెంటనే అధికార యంత్రాంగం శరవేగంగా స్పందించింది. క్షతగాత్రులను హుటాహుటిన అంబులెన్సుల్లో మోతీలాల్ నెహ్రూ ఆసుపత్రికి తరలించింది.ఈ ఘటన పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేశారు. ఆరా తీశారు. కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఎలాంటి సహాయ సహకారాలనైనా అందిస్తామని చెప్పారు. ప్రాణనష్టం తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తొక్కిసలాటను దృష్టిలో పెట్టుకుని అఖాడా పరిషత్ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. మౌని అమావాస్యను పురస్కరించుకుని ఆచరించాల్సిన అమృత్ స్నానాన్ని రద్దు చేసుకున్నట్లు తెలిపింది. సామాన్య భక్తులకు అసౌకర్యం కలిగించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామని, వసంత పంచమి నాడు తాము అమృత్ స్నాన్ ఆచరిస్తామని పేర్కొంది.ఈ దిగ్భ్రాంతికర ఘటన నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. త్రివేణి సంగమం నోస్ పాయింట్ వద్ద అమృత్, పుణ్య స్నానాలు చేయడానికి వెళ్లే ప్రయత్నం చేయొద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇతర ఘాట్ల వద్ద స్నానం ఆచరించడానికి అనువైన ఏర్పాట్లు ఉన్నాయని చెప్పారు.త్రివేణి సంగమం నోస్ పాయింట్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకున్న నేపథ్యంలో అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, వేల సంఖ్యలో భక్తులు అక్కడికే వెళ్లడం వల్ల ఈ చర్యలకు ఆటంకం కలుగుతుందని యోగి ఆదిత్యనాథ్ వివరించారు. తమకు దగ్గరగా ఉన్న ఘాట్ల వద్దకు వెళ్లాలని కోరారు. సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి పుకార్లను పట్టించుకోవద్దని కోరారు.

## సూర్యాపేట పరువు హత్య కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్



సూర్యాపేటలో జరిగిన పరువు హత్య కేసులో పోలీసులు ఈరోజు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో భార్గవి ఇద్దరు సోదరులు నవీన్, వంశీ, నానమ్మ బుచ్చమ్మ, తండ్రి సైదులు ఉన్నారు.నవీన్ స్నేహితులు బైరి మహేశ్, సాయిచరణ్లను అరెస్ట్ చేశారు. ఆరు నెలల క్రితం వడ్లకొండ కృష్ణ, భార్గవి ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రేమ వివాహం చేసుకున్నందుకు కక్ష పెంచుకున్న సోదరులు కృష్ణను హత్య చేశారు. సోమవారం నాడు పిల్లలమర్రి కాల్వకట్టపై మృతదేహం లభ్యమైంది.కృష్ణను చంపుతామని భార్గవి సోదరుడు నవీన్ పలుమార్లు బెదిరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. కృష్ణను హత్య చేసేందుకు భార్గవి కుటుంబ సభ్యులు నలుగురితో పాటు మరో ఇద్దరు కుట్రపన్నారు. రెండు నెలలుగా కృష్ణను హత్య చేసేందుకు పథకం వేశారు. ఈ నెల 19న హత్య చేయాలని భావించినప్పటికీ అది కుదరలేదు.దీంతో ఆదివారం హత్య చేశారు. సూర్యాపేటలోని జనగామ క్రాస్ రోడ్లోని ఓ నిందితుడి వ్యవసాయ భూమి వద్ద ఆదివారం రాత్రి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకొని తెల్లవారుజాము వరకు కారులో తిరిగారు. చివరకు పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాల్వకట్టపై మృతదేహాన్ని వదిలేసి నిందితులు పరారయ్యారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


### తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా

## ఫలితాలు ఎప్పుడంటే




తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీగా ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. కాగా, ఖాళీ కానున్న ఈ మూడు స్థానాలకు ప్రస్తుతం జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదలైన తక్షణమే ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది.

## హైడ్రా కమిషనర్ కు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు



**మల్కాజ్గిరి జనవరి 29 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని :** హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ కమీషనర్ ఏ.వీ. రంగనాథ్ ఐ.పి.ఎస్ ని తన కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని చిన్మయ మార్గ్ లో రోడ్డు విస్తరణ జరిగితే 100 కుటుంబాలకు నష్టం జరుగుతుందని పరిస్థితిని పునరామీక్షించాలని, జె.ఎల్.ఎస్ నగర్ దోభిఘాట్ స్థలాన్ని కబ్జాల నుండి కాపాడి రాజకులకు అప్పగించాలని, మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వక్ఫ్ బోర్డు సర్వే నంబర్ 398 399 లలోని స్థలానికి అధికారిక సర్వే నిర్వహించి కబ్జాల నుండి రక్షించాలని, కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ రాము యాదవ్, రాజక సంఘం సభ్యులు, చిన్మయ మార్గ్ కాలని వాసులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ ను సన్మానించిన మోకుదెబ్బ జిల్లా కమిటీ



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ సైదులును ఘనంగా సన్మానించిన గౌడ జన హక్కుల పోరాట సమితి "మోకుదెబ్బ" జిల్లా కమిటీ. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ములుగురి యాకయ్య గౌడ్ , యాదాద్రి జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ , బండి సత్యనారాయణ గౌడ్ , కోశాధికారి కోల శ్రీశైలం గౌడ్ , శారాజిపేట గౌడ సంఘం అధ్యక్షులు దూడల లక్ష్మణ్ , మాజీ అధ్యక్షులు దూడల సిద్ధయ్య , మాజీ అధ్యక్షులు దూడల బిక్షపతి , ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి , మాజీ ఉపాధ్యక్షులు మొరిగాడి ఉప్పలయ్య , దూడల రాజశేఖర్ , దూడల వెంకన్న , దూడల శ్రీధర్ , దూడల సంతోష్ , దూడల వేణు , మొరిగాడి శీను , దూడల వేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## సోషల్ మీడియా వారియర్స్ తో మర్రి రాజశేఖర్ రెడ్డి..




**మల్కాజ్గిరి జిల్లా జనవరి 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ తో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలల్లోకి విస్తృతంగా సోషల్ మీడియా ద్వారా తీసుకెళ్ళాలని, ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు జారీ చేసే విషయంలో జరుగుతున్న అవకతవకలకు ఎత్తి చూపాలని,అదే విధంగా పార్టీ కార్యక్రమాలను కూడా విస్తృతంగా ప్రచారం చేయాలని, నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్న విషయాన్ని కూడా యువత సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని. డివిజన్ల వారీగా పక్కా ప్రణాళికతో ప్రభుత్వం వైఖరిని ఎండగట్టాలని సోషల్ మీడియా వారియర్స్ కు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.

## ఇటిక్యాల వాసికి ఘనసన్మానం




**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**ప్రజా సేవా ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ చైర్మన్ ఫ్రాంక్ విశ్వనాథ్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ లోని మేడిపల్లిలోని తమ కార్యాలయంలో కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా నిర్వహించే బాలబాట కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ గా పది సంవత్సరాల పాటు పలు సేవా కార్యక్రమాలతో పాటు సాయంత్రం పిల్లలకు ట్యూషన్ చెప్పించడం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన, తదితర అంశాలపై చేసిన సేవలను గుర్తించి రజతోత్సవ వేడుకల్లో పట్టణానికి చెందిన తొగరు రాజును ఘనంగా సన్మానించి, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మారుతున్న సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయన్నారు. వాటిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఫ్రాంక్ విశ్వనాథ్ జర్మనీ, ముఖ్య అతిథి శ్రవణ్, సొసైటీ డైరెక్టర్లు రజిని, మేరీ, అనిత, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ దివ్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజ్గిరి జిల్లా జనవరి 29 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జి4ఎస్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండరు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తన రాజకీయ జీవితంలో కార్మికులతో గొప్ప అనుబంధం ఉన్నదని, కార్మికుల పక్షాన తను చేసిన నిస్వార్థ పోరాటాన్ని గుర్తించి పెద్దలు కే.సి.ఆర్ తనకు మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పోటీచేసే అవకాశం కల్పించారని. కార్మికుల పక్షాన నిలబడి వారికి వెన్నుదన్నుగా ఉండేందుకు కృషి చేస్తానని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం చొరవ చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జి4ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, పి.శ్రీనివాస్, రవికుమార్,నరసింహ, రామకృష్ణ రావు, రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సీఎల్పీ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హైదరాబాదులోని అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్గొండలో కామెడీ షో చేసి వచ్చాడు..నల్గొండ లో కేటీఆర్హౌరైతుహౌధర్నా అట్టర్ ఫ్లాప్ అయింది. రైతులహౌనుంచి కనీసం మద్దతు లేదు..చివరకు పార్టీ కేడర్ కూడా కేటీఆర్ ను లైట్ తీసుకున్నారు. వ్యక్తిగతంగా షో చేయడం కోసమే కేటీఆర్ రైతు ధర్నాల పేరుతో హడావిడి చేశాడు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారు...రైతు రుణమాఫీ , రైతు భరోసా , సన్న వడ్లకుహౌ బోనస్ , ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర మా కాంగ్రెస్ ప్రభుత్వానిది..రైతు భరోసా సాయాన్ని యేడాది కి 10 వేల నుంచి 12 వేలకు పెంచాం. రైతు భరోసా సాయం రైతు ఖాతాల్లో పడుతుంది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 33 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది.హౌఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది.హౌమొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలో భూమికి రైతు భరోసా చెల్లించాం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొదటి రోజు దాదాపు గా 100 కోట్ల గా పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేశాం. నల్లగొండ జిల్లాలో 31 మండలాలోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు 46.93 కోట్లు , సూర్యాపేట జిల్లాలో 23 మండలాలోని 23 గ్రామాలకు చెందిన 29,352 రైతులకు 37.84 కోట్లు,దళితులకు మూడెకరాల భూమి ఎగ్గొట్టారు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. రైతుబంధు అంటే కేసీఆర్ గుర్తుకు వస్తాడని కేటీఆర్ గప్పాలు కొడుతున్నాడు. అసలు రైతు అంటే గుర్తుకు వచ్చేది కాంగ్రెస్ మాత్రమే..రైతుకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ , ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ , రైతును ఆదుకుంది కాంగ్రెస్ రైతులను మోసం చేసింది కేసీఆర్..కేవలం రైతు బంధు ఇచ్చి అన్ని సబ్సిడీ లను ఎత్తివేసిన చరిత్ర కేసీఆర్ ది..లక్ష రూపాయల రుణమాఫీ సరిగా చేయలేకహౌ రైతులను అప్పుల పాలు చేసింది కేసీఆర్..రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది..కేటీఆర్ నీ రైతు ధర్నాలు ఇక బంద్ పెట్టుకో..నువ్వు రెచ్చగొడితే రెచ్చిపోవడానికి తెలంగాణ రైతులు అమాయకులు కాదు..రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి.. ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేసింది రేవంత్ సర్కార్ , నువ్వెన్ని రైతు ధర్నాలు చేసినా , ఎంత బిల్డప్ షోహౌ చేసినా తెలంగాణ జనం పట్టించుకోరు..నీ కథ , మీ అయ్య కథ నుహౌసీఎం రేవంత్ రెడ్డి ముగించారు. ఇక మీరు ఫామ్ హౌస్ కు , గెస్ట్ హౌస్ కు పరిమితం కావాల్సిందే..మా మంత్రి కోమటిరెడ్డి పై మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదు. కోమటిరెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి అహంకారం పెరిగిందని కేటీఆర్ అంటున్నారు..అహంకారం , బలుపు బాగా పెరిగాయనేహౌతెలంగాణ జనం నిన్ను , నీ అయ్య నుహౌఇంట్లో కూర్చొబెట్టారు గుర్తు పెట్టుకో.. కాంగ్రెస్ మంత్రులు జనంలోహౌఉన్నారు.. జనం కోసం పనిచేస్తున్నారు.

## వేల గొంతులు లక్ష డప్పుకుల సభ విజయవంతం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 29 (మన వార్తా ప్రతినిధి )**

ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు. బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రాన్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని,గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు. మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ వాసాల సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్ ,ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్ ,రాజ్ కుమార్ ,మురళి ,సురేందర్ , తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర నాయకులు, కొప్పుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..



**జమ్మికుంట, జనవరి 29( మన వార్త ప్రతినిధి):**

దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా దళిత పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు అన్నారు. దళిత బంధు రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ల ఫోటో ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళిత బంధు రెండో విడత ఆపిన దుర్మార్గుడు గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్పుగా ఉన్న కౌశిక్ రెడ్డి అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా కార్యక్రమాలు చేపిస్తూ తప్పుడు ప్రచారం చేపిస్తూ దళితులను తప్పుదోవ పట్టించే కార్యక్రమలు చేశాడని ఆరోపించారు. ఈ కుట్రలను తిప్పి కోట్టే విధంగా కౌశిక్ రెడ్డికి తన అనుచర వర్గానికి చెంపపెట్టు అని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ లు ప్రత్యేక చొరవ తీసుకొని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి అవకాశం వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామ గ్రామల లో దళితుల కుటుంబాలలో పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జమ్మికుంట మండల అధ్యక్షుడు రాచపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ఆకనపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి పంజాల మహేష్, పాతకాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డే సదానందం, బోయిని రాజ్ కుమార్, పాతకాల అనిల్, ముద్దమల్ల రవి ,కోలుగురి శ్రీనివాస్, కళ్లేపల్లి జంపయ్య, అంబాలా రజినీకాంత్, అంబాలా రాజు ,సలిగంటి సతీష్, సలిగంటి వెంకటేష్, రాచపల్లి జగన్, రాచపల్లి రాజు, రామ్ రాజేందర్, రాచపల్లి సురేష్, పుల్లూరి కుమార స్వామి, మల్లయ్య, భోగం ప్రశాంత్ రాచపల్లి శ్రీనివాస్ ,అకినపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డప్పుకుల సభ విజయవంతం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 29 (మన వార్తా ప్రతినిధి )**

ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్నలక్ష డప్పులు-వెయ్యిల గొంతుల సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు. బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రాన్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని,గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు. మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ వాసాల సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్ ,ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్ ,రాజ్ కుమార్ ,మురళి ,సురేందర్ , తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర నాయకులు, కొప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన శ్రీకాంత్ రావు



**గజ్వేల్, జనవరి 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గాంధీభవన్ లో కలిశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, వివిధ వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కొన్ని సూచనలు అందజేసినట్లు వివరించారు. త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజలతో నేరుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ సంక్షేమ పథకాలపై వివరించనున్నట్లు తెలిపారు.

## చేబర్తి పెద్ద చెరువు కు ప్రత్యేక పూజలు



**గజ్వేల్ జనవరి 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కూడవెల్లి వాగు జాతర ప్రారంభం అయిన సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి పెద్ద చెరువు లో గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మ తల్లికి,ఎల్లమ్మ తల్లికి, హనుమాన్ స్వామికి కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్,తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, జాలని యాదగిరి,ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, స్వేరో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిన్ని కృష్ణ,యువ నాయకుడు పోయిల బాలస్వామి, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త, మాట్లాడుతూ కూడవెల్లి వాగు జాతర ప్రారంభమైన సందర్భంగా కూడవెల్లి జన్మస్థలమైన చేబర్తి పెద్ద చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించి, చేబర్తి పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు దాదాపు 108 ఎకరాల విస్తీర్ణం కలిగిన పెద్ద చెరువు ద్వారా దాదాపు 300 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొని అభివృద్ధి చేయాలని, చేబర్తి నుండి గంగాపురం వరకు చెరువు కట్టపై బి టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం,నర్సింలు, గంధమల్ల తిరుపతి, గుడాల నరేష్,కరుణాకర్, సత్యం, గాలేష్, మహేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక..




**ఇల్లంతకుంట జనవరి: 29 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో మోడల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల మహాసభ బుధవారం రోజున నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి,కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఎస్సీ హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహ సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నూతన మండల అధ్యక్షులుగా బండారి చందు కార్యదర్శిగా దేవరకొండ అజయ్ ఉపాధ్యక్షులు భట్టి హరికృష్ణ,పున్ని పవన్,శివ ప్రసాద్ కళాశాల గర్ల్స్ కన్వీనర్ అఖిల,కో కన్వీనర్ హంసలేక,కీర్తన,విష్ణుప్రియ నాయకులు జెట్టి వేణు గుంటి రాజు,దొమ్మటి శ్రీహరి రాజు,పవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రతిఒక్కరికి ఉన్నత భవిష్యత్తులభిస్తుంది.చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ



**జనవరి 29 మన వార్త ప్రతినిధి**
**-కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పుస్తకాల పంపిణీ...**
సమాజంలో విద్యతోనే ప్రతిఒక్కరికి ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ పేర్కొన్నారు. సాలారే మిల్లత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏఐఎంఐఎం పార్టీ పట్టణాధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో చదువులో రాణించాలని అన్నారు. విద్యతోనే భవిష్యత్తు సమూల మార్పు చెందుతుందని ప్రతి విద్యార్థి లక్ష్యాలను పెట్టుకొని ఉన్నతగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జాబేర్ బిన్ సయీద్,నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు జావిద్,నాయకులు మహమూద్,మజహర్,ఇసాక్,మూసెబ్,యాసర్,ఇమ్రాన్,మర్వాన్,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 29 ( మన వార్త ప్రతినిధి )**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను రేపు ఉదయం లోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరు లో 7 మరియు బూర్గంపాడు లో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31 తారీకు లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు మరియు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి. పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ఎన్నికల హామీలు నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 29 ( మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాసరావు. అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈటీవల చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డు పంపిణీ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను పంపిణీ చేస్తున్న దానికి కృతజ్ఞతగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. పాల్వంచ మండలం పరిధిలోని తొగ్గూడెం గ్రామంలో అక్కడ గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న .కొత్వాల మాట్లాడుతూ రైతు భరోసా కింద మొదటి విడతగా రూ. 6000 , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 6000 రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ అయిందన్నారు. గతంలో రైతులు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ పంపిణీచేశారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రజలందరూ మద్దతుగా ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర రామ్మూర్తి,భూక్య గిరిప్రసాద్, కొండం పుల్లయ్య, బాదర్ల జోషి, మాలోత్ నంద నాయక్, చౌగాని అప్పారావు, బాలాజీ, వెంకట్రెడ్డి కుమార్, బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ఎన్నికల హామీలు నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 29 ( మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాసరావు. అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈటీవల చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డు పంపిణీ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను పంపిణీ చేస్తున్న దానికి కృతజ్ఞతగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. పాల్వంచ మండలం పరిధిలోని తొగ్గూడెం గ్రామంలో అక్కడ గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న .కొత్వాల మాట్లాడుతూ రైతు భరోసా కింద మొదటి విడతగా రూ. 6000 , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 6000 రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ అయిందన్నారు. గతంలో రైతులు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ పంపిణీచేశారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రజలందరూ మద్దతుగా ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర రామ్మూర్తి,భూక్య గిరిప్రసాద్, కొండం పుల్లయ్య, బాదర్ల జోషి, మాలోత్ నంద నాయక్, చౌగాని అప్పారావు, బాలాజీ, వెంకట్రెడ్డి కుమార్, బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం..



**-దళిత బంధు సాధన సమితి సంబరాలు...**
**జమ్మికుంట, జనవరి 29( మన వార్త ప్రతినిధి)**:హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ పార్టీకి దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ జమ్మికుంట లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం దళితబంధు నిధులు మంజూరు కావడానికి కృషచేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ , హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఓడితేల ప్రణవ్ బాబు అలాగే బీ ఆర్ ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సాధన సమితికి వెన్నుముకలాగా పని చేసిన నియోజకవర్గం లోని ప్రతి లబ్ధిదారులకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టి, అక్రమ అరెస్టులు పోలీస్ కేసులు అన్నింటిని ఆదిగమించి దేనికి భయపడకుండా అనుక్షణం ప్రభుత్వం పై దళితబంధు కోసం పోరాటం చేసిన దళితబంధు సాధన సమితి కష్టాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వనికి దళితబంధు సాధన సమితి, లబ్ధిదారులు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి ఇంచార్జ్ కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, మహంకాళి రమేష్ ,సరిగోమ్ముల విజయ్, రామంచ శ్రీకాంత్, చందు, రాజేష్, రత్నాకర్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్.ఎస్ విషపు కోరల్లో యుజిసి...



**-రాష్ట్రాల హక్కులను హరిస్తున్న యూజీసీ ముసాయిదాను రద్దు చేయాలి...**

**-యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం...**

**జనవరి29బీ హన్మకొండ జిల్లా పరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి రమేష్)**

ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో యు జి సి తీసుకొచ్చినటువంటి నూతన ముసాయిదా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయం కాపాడుకుందాం అనే కరపత్రాన్ని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టార్ ఆచార్య మల్లారెడ్డి అలాగే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ శ్రీకాంత్ విద్యార్థులతో కలిసి విడుదల చేశారు.అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యాలయాలు కళాశాలలో ఉపాధ్యాయులు అకాడమిక్ సిబ్బంది నియామకాలు ప్రమోషన్స్ కోసం కనీస అర్హతలు ఉన్నత విద్యలో ప్రమాణాలు నిర్వహణ పేరుతో యుజిసి ముసాయిదా మార్గదర్శకత్వం జనవరి 6న డ్రాఫ్ట్ విడుదల చేశారు. అయితే భారతదేశ ఉన్నత విద్యా రంగంలో ప్రమాదకర మైనదిగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ హిందుత్వ భావజాలం గల వ్యక్తులను విశ్వవిద్యాలయ కేంద్రాలుగా ప్రొఫెసర్లు వైస్ ఛాన్సలర్లు గా నియమించే విధంగా విద్యను మరింత కేంద్రీకరణ కార్పొరేటీకరణ చేసే దిశగా బిజెపి పూనుకుంది. నూతన విద్యా విధానం 2020లో భాగంగానే ఈ ముసాయిదా తీసుకువచ్చారని ఇది విద్యారంగంపై రాష్ట్రాలకు ఉన్న అధికారాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ భారత రాజ్యాంగ మౌలిక సూత్రమైన ఫెడరలిజానికే ముప్పు తెచ్చే విధంగా ఉందని విమర్శించారు. ఈ ముసాయిదాతో స్వయం ప్రతిపత్తిగా అధ్యయన కేంద్రాలుగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలు ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తి క్యాంపుల్ గా మారుతాయని అన్నారు. ఉన్నత విద్యలో ఇంతటి విష భవాజాలాన్ని నింపే యు జి సి ముసాయిదాను విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్,యూనివర్సిటీ అధ్యక్షులు సాయి కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, అఖిల్, మంగీలాల్, సాయి అలాగే యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మహోత్సవాలు..



**జమ్మికుంట జనవరి 29( మన వార్త ప్రతినిధి):**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మోటారు వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా బుదవారం జమ్మికుంట లారీ అసోసియేషన్ వద్ద ఓనర్స్ మరియు డ్రైవర్స్ కు భద్రత గురించి అవగాహన కల్పించారు. డ్రైవింగ్‌లో నైపుణ్యం సరిగా లేకపోవడం, రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు చాలా జరుగుతున్నాయన్నారు.డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం,మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు.వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలి. ముందు వెళ్లే వాహన డ్రైవరు దారి ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించకండన్నారు. కదులుతున్న వానాన్ని ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదన్నారు. రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్లైట్ డిమ్ చేయాలి,ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనముతో దాటాలని, క్షేమంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. వాహానికి సంబందించిన ఇన్సూరెన్స్ రెన్యువల్, ట్యాక్స్, పొల్యూషన్ రికార్డులన్నీ బస్సులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు నిబంధనలు పాటించాలని తెలిపారు.మద్యం తాగి, నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధుల విడుదలకు కాంగ్రెస్ పచ్చ జెండా..

**జమ్మికుంట, జనవరి 29( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ దళిత సామాజిక వర్గానికి తీపి కబురును అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం.దళిత బంధు నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్,వివిధ మంత్రులకు చేసిన వినతులను పరిశీలించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించి దానికి సంబంధించిన జీవోను మంగళవారం నాడు విడుదల చేశారు.గత ఉప ఎన్నికల సమయంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన దళిత బంధు పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించలేకపోయింది,కాగా లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు ఉన్నా వారికి నిధులు విడుదల చేయలేక వారిని ఇబ్బందులకు గురిచేసింది.అయితే గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇప్పుడు నిధుల విడుదలకు ఆమోదం తెలిపారు.ఈ నిధులు రావడంలో స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ పూర్తిస్థాయిలో సఫలీకృతుడయ్యాడు.ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కు పలుమార్లు ఈ విషయంపై చర్చించి వినతులను అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తుందని మరోసారి ఈ నిధుల విడుదల ద్వారా అర్థమైందని దళితుల పట్ల నిజమైన ప్రేమ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని రుజువైందని ప్రణవ్ అన్నారు.మూడేళ్ల పాటు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉండి అధికారంలో ఉన్న కూడా దళితులకు దళిత బంధు ఇప్పించడంలో కౌశిక్ రెడ్డి విఫలమయ్యాడని ఎద్దేవా చేశారు.నిధుల విడుదల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అందజేస్తామని తెలిపారు.

# నల్లగొండలో కేటీఆర్ కామెడీ షో....




**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండలో కామెడీ షో చేసి వచ్చాడు. నల్లగొండలో కేటీఆర్ రైతు ధర్నా అట్టర్ ఫ్లాప్ అయింది.ౖతుల నుంచి కనీస మద్దతు లేదు.చివరకు పార్టీ కేడర్ కూడా కేటీఆర్ ను లైట్ తీసుకున్నారు.. వ్యక్తి గతంగా షో చేయడం కోసమే కేటీఆర్ రైతు ధర్నాల పేరుతో హడావిడి చేస్తున్నాడు..రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారు.హరైతు రుణమాఫీ , రైతు భరోసా , సన్న వడ్లకు బోనస్ , ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది అన్నారు. రైతు భరోసా సాయాన్ని ఏడాదికి 10 వేల నుంచి 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. రైతు భరోసా సాయం రైతు ఖాతాల్లో పడుతుంది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ. 569 కోట్ల రైతు భరోసా విడుదల చేసిందన్నారు.మొత్తం 32 జిల్లాలలో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ. 569 కోట్లు వారి ఖాతాలో జమ చేసింది.కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పదు గుర్తుపెట్టుకో కేటీఆర్..మీలాగా హామీ ఇచ్చి మోసం చేసిన చరిత్ర మాకు లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారని కేటీఆర్ అంటున్నాడు. కేటీఆర్ ఎన్నికల కోసం హామీ ఇచ్చే నైజం మాది కాదు మీది. ఉప ఎన్నికల్లో గెలవడం కోసం దళిత బంధు లాంటి పథకాలను ప్రారంభించి ఆ తర్వాత జనాన్ని మోసం చేసిన పచ్చి మోసగాళ్లు మీరు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని , డబుల్ బెడ్ రూం , మూడు ఎకరాల భూమి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. రైతుబంధు అంటే కెసిఆర్ గుర్తుకు వస్తాడని కేటీఆర్ గప్పాలు కొట్టుకోవడం విడ్డూరంగా ఉంది. అసలు రైతు అంటే గుర్తుకు వచ్చేది కాంగ్రెస్ మాత్రమే. రైతుకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ , ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ , రైతులను ఆదుకుంది కాంగ్రెస్,రైతులను మోసం చేసింది కెసిఆర్. కేవలం రైతుబంధు ఇచ్చి అన్ని సబ్సిడీలను ఎత్తివేసిన చరిత్ర కేసీఆర్ ది. లక్ష రూపాయల రుణమాఫీ సరిగ్గా చేయలేక రైతులను అప్పులపాలు చేసింది కేసీఆర్..రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది.కేటీఆర్ నీ రైతు ధర్నాలు ఇక బందు పెట్టుకో నువ్వు రెచ్చగొడితే రెచ్చిపోవడానికి తెలంగాణ రైతులు అమాయకులు కాదు.రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి.ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేసింది రేవంత్ రెడ్డి. నువ్వు ఎన్ని రైతు ధర్నాలు చేసిన తెలంగాణ జనం పట్టించుకోరు.మీ అయ్యా కొడుకుల కథను సీఎం రేవంత్ రెడ్డి ముగించారు.ఇక మీరు ఫామ్ హౌస్ కు, గెస్ట్ హౌస్ కు పరిమితం కావాల్సిందేనని.మా పార్టీ మంత్రులపై మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదని భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# నాగారం కోదండ రామస్వామి ఆలయంలో జాతర మహోత్సవం....



**వేములవాడ జనవరి 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

నాగారం గ్రామంలో గుట్టపై వేంచేసి ఉన్న కోదండరామస్వామి ఆలయంలో మాఘమావాస్య సందర్భంగా జాతర మహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భక్తులందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 6 గంటలకు ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు యజ్ఞచార్య శ్రీవాత్సవ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు దాదాపు 3,000 మంది భక్తులు దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు....



**-న్యాయస్థానం ముందు హాజరుపరిచిన యాదాద్రి భువనగిరి పోలీసులు...**

**-నేరస్తులను పట్టుకున్న పోలీసులను అభినందించిన సిపి....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**మధ్యతరగతి మహిళలను లక్ష్యంగా చేసుకొని మాయ మాటలతో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను రాచకొండ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారని రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇట్టి ముఠా వివిధ ప్రదేశాలలో పనిచేస్తూ విలువైన వస్తువులను దోచుకోవడానికి మోసపూరిత మాటలతో మభ్యపెట్టి దోచుకుంటున్నారు. తేదీ 21-01-2025 రోజున భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం మరియు దోపిడి కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దోపిడీ భువనగిరి పాత బస్టాండ్ వద్ద సంఘటన జరిగింది. ఇక్కడ బాధితురాలిని ఐదుగురు నిందితులు సంప్రదించారు. ఆమెను గందరగోళ సంభాషణలో నిమగ్నం చేసి ఆమె దృష్టిని మరలించి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును దొంగలించడం జరిగింది. ఇట్టి ముఠాలో ఉన్నటువంటి ఒక మైనర్ బాలుడు సహాయం కోరుతూ బహిరంగ ప్రదేశాలలో బాధితులను సహాయం కోరే నేపంతో వారిని సంప్రదించడంతో పాటు డబ్బుల కట్టను ప్రదర్శిస్తూ పేపర్ నోట్స్ తో నిజమైన కరెన్సీ మధ్య మ్యాజిక్ చేస్తూ బాధితుల ఆభరణాలకు బదులుగా డబ్బును పెట్టడం జరుగుతుంది. బాధితులు పరధ్యానంలో ఉండగా ఇతర ముఠా సభ్యులు బాధితుల విలువైన వస్తువులను అప్పగించమని వారిని ఒత్తిడి చేస్తారు. సదరు బాధితులు ఇట్టి విషయాన్ని గ్రహించే ముందు ఇట్టి ముఠా అక్కడ నుండి తప్పించుకుంటారు. బాధితులను ప్రభావితం చేయడానికి మత్తు పదార్థాలను వాడి నిందితులను బుట్టలో పెడతారు. ఇట్టి దర్యాప్తులో మొత్తం 232.75 గ్రాముల బంగారం రూ.17 లక్షలు నగదు స్వాధీన పరుచుకున్నట్లు కమిషనర్ తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బహిరంగ ప్రదేశాలలో సంచరించే అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని వారికి దూరంగా ఉండి మాట్లాడాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు మీ విలువైన వస్తువులను తెలియని వ్యక్తులకు చూపకూడదు. ఏదైనా అనుమానాస్పదంగా ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నేరాలను అరికట్టడానికి మీ వంతు సహాయ సహకారాలు ఉండాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ , రాచకొండ భువనగిరి జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర ఐపీఎస్ , భువనగిరి డివిజన్ ఏసిపి సిహెచ్ లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ కే సురేష్ కుమార్ , ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బంది ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత



**వాజేడు జనవరి 29 మనవార్త**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది అయినటువంటి ఏ.పి.ఓ, ఈసి, టిఏలు, సిఓలు,ఫీల్డ్ అసిటెంట్లు పగలనక,రాత్రనక పనులు చేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా జీతాలు లేనందున నిరసన తెలుపుతూ ఎంపీడీఓ విజయ కు వినతి పత్రాన్ని సమర్పించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# వేల గొంతులు లక్షల డప్పు కార్యక్రమానికి తరలిరావాలి..



**జమ్మికుంట, జనవరి 29( మన వార్త ప్రతినిధి):**భారతదేశ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ కులంలో ఏ, బి, సి, డి వర్గీకరణ తీర్పును అమలు చేయాలని ఫిబ్రవరి 7 న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరగబోవు వేల గొంతులు.లక్షల డప్పు లతో. కార్యక్రమం సందర్భంగా తెలంగాణ హైకోర్టులో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సంఘీభావంతో హైకోర్టు నాలుగో గేటు నుండి ఆరో గేటు వరకు మందకృష్ణ మాదిగ మరియు బార్ కౌన్సిల్ మెంబర్స్, సంఘీభావం తెలిపారు. వివిధ కులాల న్యాయవాదులు మరియు మాదిగల యాడ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డప్పులు కొడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మందకృష్ణ మాదిగ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెలుగూరి సదయ్య న్యాయవాది పాల్గొని, మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర సమయంలో న్యాయవాదులు నాయకత్వం వహించిందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో న్యాయవాదుల పాత్ర ప్రముఖమైనదని, ఎస్సి వర్గీకరణ మరియు ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమానికి న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నామని తెలిపారు.

## అన్నదానం మహాదానం ఎన్ సీ రాజమౌళి



**గజ్వేల్ జనవరి 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)** అన్నదాన మహాదానమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, మాట్లాడుతూ అన్నదానం మహాదానమని గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, కీర్తిశేషులు నేతి అనసూయ జ్ఞాపకార్థం వారి కుమారులు నేతి సత్యనారాయణ,నేతి లక్ష్మి నర్సయ్య,నేతి శ్రీనివాస్,నేతి వేణుగోపాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అమావాస్య నాడు అన్నదానం చేస్తే పితృదేవతలకు శాంతి కలుగుతుందని ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొమురవెల్లి సుధాకర్, సూర ఆంజనేయులు,లయన్ మల్లేశం గౌడ్, రుక్మయ్య, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామప్ప రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం...



**వేములవాడ జనవరి 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** నాయి బ్రాహ్మణ సేవా సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ రామప్ప రామలింగేశ్వర స్వామి 48వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అన్న ప్రసాద వితరణ దాదాపు పదివేల మందికి భోజనాలు కూడా నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.. ఇట్టి జాతర మహోత్సవంలో దాదాపు ఒక 30 వేల మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మెట శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, కోత్వాల ప్రసాద్ ప్రధాన కార్యదర్శి, సమ్మెట రవీందర్ క్యాషియర్, అవధూత పరశురాములు ఉపాధ్యక్షులు, కొత్వాల్ అనిల్ సహాయ కార్యదర్శి, మరియు తదితరులు ఉన్నారు.

## 37వ సారి రక్తదానం చేసిన కరుణాకర్....



**వేములవాడ జనవరి 29 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** అత్యవసర సమయంలో రక్తదానం చేసి మరొకసారి మానవతాదృక్పథం చాటుకున్నాడు వేములవాడ పట్టణానికి చెందిన తొగరి కరుణాకర్ ( విలేకరి ) 37 వ సారి %ూది% ం పాజిటివ్ పట్టణంలోని అమృత నర్సింగ్ హెూం లో సుభాష్ నగర్ కీ చెందిన పోతారం బొందయ్యా 70 ఏళ్ల వృద్ధునికి రక్తదానం చేసాడు. ఇప్పటికి గర్భిణీ స్త్రీలకు 20 సార్లకు పైగా డెలివరీ సమయంలో దానం చేసాడు. యాక్సిడెంట్ కేసులు, వృద్ధులకు 17 సార్లు వివిధ ఆసుపత్రిలో రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. తన జీవిత కాలంలో 100 సార్లు పైగా దానం చేయడమే తన కర్తవ్యం అని తెలిపాడు. ఆసుపత్రి డాక్టర్ ఆనందరెడ్డి కరుణాకర్ ను అభినందించాడు.

## మామిడిపల్లిలో మొదలైన మాఘమాసం జాతర...



**కోనరావుపేట జనవరి 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** మాఘ మాసం జాతర రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి సీతారాముల సన్నిధిలో కనుల పండుగగా జరుగుతుందని అర్చకులు కృష్ణ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా అమావాస్య రోజు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించి సీతారాములను దర్శించుకోవడం ద్వారా సకల శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి సంవత్సరం మాఘ మాస జాతర అత్యంత వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. వేములవాడ రాజన్న ఆలయ ఈవో శ్రీ కె.వినోద్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా కొనరావుపేట ఎమ్మార్వో కుటుంబ సమేతంగా వచ్చి సన్నిధిలో జాతర ప్రారంభ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. క్యూలైన్ల లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ అధికారులు,ఎస్సై ప్రశాంత్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఆలయ ఏఈఓ లు గట్టు శ్రావణ్, బ్రాహ్మణ గారి శ్రీనివాస్, డి ఈ మైపాల్ రెడ్డి, ఏ ఈ రామకృష్ణారావు, ఆలయ పర్యవేక్షకులు వెంకటప్రసాద్, ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ శక్తిసాయి నగర్ లో అక్రమ నిర్మాణం:పట్టించుకోని అధికారులు



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,జనవరి 29, మనవార్త.** మల్లాపూర్ ఐదవ డివిజన్ శక్తి సాయి నగర్ వైష్ణోదేవి బార్ వెనకాల అనుమతులు ఒకలా ఉంటే నిర్మాణాలు మాత్రం మరోలా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారుడు. అనుమతులకు నిర్మాణాలకు ఏమాత్రం పొంతన లేకుండా తన ఇష్టారాజ్యంగా, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ,అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా అధికారుల అండతో నిర్మాణం యదేచ్ఛగా కొనసాగిస్తున్న అక్రమ నిర్మాణదారుడు. ఈ అక్రమ నిర్మాణం వైపు అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం పై అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణ దారుణ వద్ద ఎలాంటి ముడుపులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడి ఈ అక్రమ నిర్మాణం పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానిక ప్రజలు.

## చెన్నకేశవ ఉత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేకి ఆహ్వానం





**(కల్వకుర్తి) జనవరి 29 మన వార్తా ప్రతినిధి** హైదరాబాద్ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని వారి నివాసంలో మార్చాల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు కలవడం జరిగింది. రథసప్తమి సందర్భంగా ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే ని కలిసినవారిలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మేకల పాండు, మేకల కురుమయ్య, నాగిళ్ళ మణిపాల్, తలారి పురుషోత్తం, రాగుల కిరణ్, గోరటి కిరణ్, మహేష్ తదితరులు ఉన్నారు. అదే విధంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్ కి, రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఇందిరా శోభన్ కి, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్ కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను సైబరాబాద్ సీపీ ఆకస్మిక తనిఖీ....




**జనవరి 29 మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి పోలీసు స్టేషన్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ఫైల్స్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని, అందరూ సీరియస్‌గా పనిచేయాలని, అనుమానిత ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా వేసి ఉంచాలని పోలీసులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండొద్దన్నారు. పోలీస్ స్టేషన్లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను చూసి మెచ్చుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు వివరించాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం పోలీస్ స్టేషన్లో పరిధిలో నమోదైన కేసులను కేసులకు సంబంధించిన ఫైలను రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సాంకేతిక పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఫంక్షన్ వర్టికల్ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజలు మనలు పొందేల విధులు నిర్వహించాలని మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. దాదాపు గంట పాటు అధికారులతో మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో శంషాబాద్ డిసిపి బి.రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ షాద్నగర్ ఏసీపీ రంగస్వామి, ఆమనగల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కుమార్, స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూట్యూబ్ ఫోక్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక..



**వేములవాడ జనవరి 29 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** యూట్యూబ్ ఫోక్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక నిన్న మంగళవారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ తొగరి కరుణాకర్ ను, ప్రధాన కార్యదర్శిగా తాండ్రల తిరుపతి, ఉపాధ్యక్షులుగా తాళ్లపెల్లి నాగరాజు, నాగం మురళి, కోశాధికారిగా అర్సం తిరుపతి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శేఖర్, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఫోక్ ప్రొడ్యూసర్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ యూట్యూబ్ రంగంలోనే అధికంగా ఛానల్ లు రాజన్న సిరిసిల్ల జిల్లా లో ముఖ్యంగా వేములవాడ నుండి అధికంగా ఉన్నాయని, షూటింగ్ సమయంలో చిన్న అవంతరాలు ఎదురవుతున్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు. ప్రొడ్యూసర్ లకు లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, తనవంతు బాధ్యతగా ప్రతి సభ్యులకు ఇన్సూరెన్స్ అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ కళకు పుట్టినిల్లు అయినా వేములవాడ నుండి ప్రపంచ ప్రాఖ్యత కళాకారులు మిద్దె రాములు అలాగే సి. నారాయణ రెడ్డి ఇదే వేములవాడ నుండి తమ కళను ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి నాగరాజు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, షూటింగ్ సమయంలో ఏదయినా సమస్య వస్తే ముందుండి పరిష్కారం చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గ సభ్యులకు తోటి ప్రొడ్యూసర్ లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ లు ఎండి. రఫీక్, రంగు అనిల్, నాగం పర్శరాం, దెబ్బ ప్రశాంత్, బాలశేఖర్, దుర్గం మహేష్, అల్లే గణేష్, రాజాగాంగయ్య, ప్రశాంత్, మిద్దె వినీత్, దేవరాజ్, సత్యలింగం, నాగం గణేష్, జక్కని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల ముందు పథకాలు ప్రకటించడం, ఆ తర్వాత విస్మరించడం బీఆర్ఎస్ నైజం మంత్రి సీతక్క



**– అధికారంలో ఉన్నప్పుడు మరుపులు, అధికారం పోగానే అరుపులు...**

**– నల్గొండలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీతక్క సీరియస్...**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,జనవరి 29, మనవార్త.** 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు బంధు, హుజూరాబాద్ ఉప ఎన్నికల కోసం దళిత బంధు, జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు ఇంటికి పది వేలు, 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ బంధు, మైనారిటి బంధు పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే చరిత్ర బీఆర్ఎస్ దని మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆత్మగౌరవ ఇండ్ల నిర్మాణ వ్యయాన్ని రూ.5 నుంచి రూ.3 లక్షలకు తగ్గించి, ఇంట్లో కూర్చోని లబ్దిదారుల జాబితాను రెడి చేస్తే..ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేసారు. ప్రజల సమక్షంలో పథకాల అర్హులను ఎంపిక చేస్తుంటే తట్టుకోలేక అమాయకులను ఆత్మహత్యలు చేసుకునేలా ప్రోత్సహించి రాజకీయాలు చేస్తోంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు మరుపులు అధికారం పోగానే అరుపులు అన్నట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజలను ఓట్ల యంత్రాలుగా చూసినందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అధికారం దూరం కావడాన్ని జీర్ణించుకోలేక కేటీఆర్ నోరు పారేసుకుంటున్నారని సీతక్క మండిపడ్డారు. ఉచిత ఎరువులు, పంట బోనస్ హమీలను విస్మరించిదెవరని కేటీఆర్ ను మంత్రి సీతక్క ప్రశ్నించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడించినా ఆత్మపరిశీలన చేసుకోకుండా ఆత్మస్తుతి, పరనిందకు పరిమితం అయితే లాభం లేదన్నారు సీతక్క

## జూన్ నాటికి నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సిద్ధం చేయాలి మంత్రి తుమ్మల...



**– సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సమీక్ష...**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,జనవరి 29, మనవార్త.** బుధవారం సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న పనులపై పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి సిద్ధిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆయిల్ పాం రైతులకు అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. శివరాంపల్లిలో మెఘా ఆయిల్ ఫ్యాకింగ్ స్టేషన్ ను జూన్ చివరివరకు నిర్మాణం పూర్తి చేసి ఆయిల్ ఫెడ్ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకరావాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కల్లూరి గూడెంలో ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రవాణ కోసం రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ఆయిల్ పాం రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జోగులంబ గద్వాల జిల్లాలో జూన్ వరకు ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ లో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ చీఫ్ సెక్రటరీ రాఘునందన్ రావు, ఆయిల్ ఫెడ్ ఎండి. యాస్మీన్ బాషా,ఆయిల్ఫె డ్ అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్.ఆర్ మెనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.